ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 07.08.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు రోజుల పర్యటనకై ఈరోజు న్యూజిలాండ్ చేరుకున్నారు.
2. ఐటి విప్లవం వల్ల ప్రతి పౌరుడు ప్రయోజనం పొందేలా ఐటి పరిశ్రమను దేశంలోని 2-టైర్, 3-టైర్ నగరాలకు విస్తరించాలని కేంద్రం యోచిస్తున్నట్లు కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు.
3. పదవ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఈరోజు దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. చేనేత రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ పురస్కారాలు అందజేస్తారు.
4. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ డెమొక్రటిక్ పార్టీ దేశాధ్యక్ష అభ్యర్థిగా అధికారిక పూర్వకంగా నామినేట్ అయ్యారు.

**PREZ- NEW ZEALAND**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు రోజుల పర్యటన కై ఈరోజు న్యూజిలాండ్ చేరుకున్నారు. న్యూజిలాండ్ గవర్నర్ జనరల్ డామే సిండి కిరో ఆహ్వానం మేరకు రాష్ట్రపతి న్యూజిలాండ్‌ను సందర్శిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ముర్ము - గవర్నర్ జనరల్ కిరోతో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహిస్తారు . తర్వాత ప్రధాన మంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌ను కలుస్తారు. అనంతరం ద్రౌపది ముర్ము ఒక విద్యా సదస్సులో ప్రసంగిం చి, ప్రవాస భారతీయులతో సంభాషిస్తారు. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యే విధంగా ఈ

పర్యటన సాగనుంది. ముర్ము తన 2 రోజుల ఫిజీ పర్యటన ముగించుకుని న్యూజిలాండ్ సందర్శిస్తున్నారు. పసిఫిక్ ద్వీప దేశాన్ని సందర్శించిన మొదటి భారత రాష్ట్రపతిగా ఆమె గుర్తింపు పొందారు. కాగా, తన మొదటి విడత పర్యటనలో ఫిజియన్ నాయకులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించడంతో పాటు , ముర్ము భారతీయ ప్రవాసులతో సంభాషించారు . నాడిలోని శ్రీ శివ సుబ్రమణ్య ఆలయాన్ని సందర్శించారు.

NSD

**LS - IT**

ఐటీ విప్లవం వల్ల ప్రతి పౌరుడు ప్రయోజనం పొందేలా ఐటీ పరిశ్రమను దేశంలోని టైర్-2, టైర్-3 నగరాలకు విస్తరించాలని ప్రభుత్వం యోచిస్తోంద ని ఎలక్ట్రానిక్, ఐటీ శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ.... ప్రభుత్వం 65 భారత సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ కేంద్రాలను ఏర్పాటు చేసిందని, వాటిలో 57 టైర్-2 , టైర్-3లో ఉన్నాయని చెప్పారు. నగరాలు , గ్రామాలలో కనెక్టివిటీని పెంచడానికి, ఐటీ హబ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం మరింత చొరవ తీసుకుంటుందని ఆయన అన్నారు. ఐటీ రంగంలో 54 లక్షల మందికి ఉపాధి కల్పించామని , అందులో 37 శాతం మంది మహిళా ఉద్యోగులున్నారని ప్రసాద తెలిపారు.

**NSD**
**VP- PM- HANDLOOM DAY**

10వ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఈరోజు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ రోజును పురస్కరించుకుని, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, తన భార్య సునీతా ధన్కడ్ తో కలిసి కొత్త ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరవుతున్నారు. కాగా, దేశ ప్రజలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న చేనేత గొప్ప వారసత్వం, శక్తివంతమైన సంప్రదాయం గురించి ఎంతో గర్వపడుతున్నానని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో, ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. దేశంలోని చేతివృత్తుల వారి నైపుణ్యాన్ని చూసి దేశం ఎంతో గర్విస్తోందని అన్నారు.

**NSD**

**TAGORE- DEATH ANNIVERSARY**

విశిష్ట కవి , నోబెల్ గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి సందర్భంగా దేశం ఆయనకు నివాళులర్పిస్తోంది. ఈ సందర్భంగా హోం మంత్రి అమిత్ షా సోషల్ మీడియా పోస్ట్ లో ఆయనను స్మరించుకున్నారు. దేశ ప్రజలలో ఆత్మగౌరవ భావాన్ని పెంపొందించడం ద్వారా స్వాతంత్ర్య ఉద్యమానికి పాటుపడ్డారని, విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం ద్వారా యావత్ ప్రపంచానికి భారతీయ తత్వశాస్త్రాన్ని పరిచయం చేశారని షా కొనియాడారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి, వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కూడా ఠాగూర్ కి ఘనంగా నివాళులర్పించారు.

**NSD**
**US KAMALA HARRIS**

అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ డెమోక్రటిక్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా అధికారిక పూర్వకంగా నామినేట్ అయ్యారు. దీంతో ఆమె అమెరికాలోని ఒక ప్రధాన రాజకీయ పార్టీ నుండి అధ్యక్ష అభ్యర్థిగా నామినేషన్ పొందిన మొదటి భారతీయ-అమెరికన్ అయ్యారు. కమలా హారిస్ తన ఉపాధ్య అభ్యర్థిగా మిన్నెసోటా గవర్నర్ టిమ్ వాల్జ్‌ను ఎన్నుకున్నారు. జాతీయ పార్టీ డెమోక్రటిక్ పార్టీ ప్రతినిధుల ఐదు రోజుల రౌండ్ల ఆన్‌లైన్ పోలింగ్ నిన్న రాత్రి ముగిసిన తర్వాత హారిస్ నామినేషన్ అధికారికంగా ధృవీకరించారు. 99 శాతం మంది ప్రతినిధులు హారిస్‌కు అనుకూలంగా ఓట్లు వేసినట్లు పార్టీ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ నెలాఖరులో చికాగోలో జరిగే డెమోక్రటిక్ పార్టీ జాతీయ మహాసభలో ఆమె నామినేషన్‌ను లాంఛనప్రాయంగా ఆమోదించనున్నారు. మిడ్ వెస్ట్రన్ గవర్నర్ మాజీ సైనిక ఉద్యోగి అయిన డెమొక్రాటిక్ పార్టీ ఉపాధ్య అభ్యర్థి వాల్జ్ తమ రాష్ట్రం కోసం ప్రతిష్టాత్మకమైన డెమోక్రటిక్ పార్టీ ఎజెండాను అమలు చేయడంలో సహాయపడ్డారు , ఇందులో అబార్షన్ హక్కుల కోసం విస్తృత రక్షణలు ఉన్నాయి. కుటుంబాలకు ఉదారంగా సహాయం చేశారు.

**NSD**
**BANGLADESH - INTERIM GOVT**

బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ తాత్కాలిక ప్రభుత్వ అధిపతిగా నోబెల్ బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్‌ను నియమించారు. ఢాకాలోని అధ్యక్ష భవనం బంగాభబన్‌లో త్రివిధ దళాల అధిపతులు , విద్యార్థి ఉద్యమానికి చెందిన 13 మంది సభ్యుల ప్రతినిధి బృందంతో అధ్యక్షుడు షహబుద్దీన్ నిన్న జరి పిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. వివిధ రాజకీయ పార్టీలతో సంప్రదింపుల తర్వాత తాత్కాలిక ప్రభుత్వంలోని ఇతర సభ్యులను ఖరారు చేస్తామని అధ్యక్ష కార్యదర్శి జాయ్నల్ అబెదిన్ మీడియా ప్రతినిధులకు చెప్పారు. రాష్ట్రపతి పార్లమెంటును రద్దు చేశారు. యూనస్ 2006లో గ్రామీణ బ్యాంక్ ద్వారా పేదరిక వ్యతిరేక పోరాటానికి నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్నా రు. దేశంలోని అనేక ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక ఘటనలలో ఇప్పటి వరకు మరణించిన వారి సంఖ్య 440కి పెరిగింది. మరోవైపు బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధినేత్రి , మాజీ ప్రధా నమంత్రి ఖలీదా జియా గృహనిర్బంధం నుంచి విడుదలయ్యారు.

NSD

**PAK NATIONAL-TRUMP**

అమెరికా మాజీ అధ్యక్షుడు , రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ను, ఇతర ప్రభుత్వ అధికారులను హత్య చేయడానికి కుట్ర పన్నాడన్న ఆరోపణలపై ఇరాన్‌తో సంబంధాలు కలిగిన పాకిస్తానీ జాతీయుడిపై అభియోగాలు మోపారు. నిన్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను అంతమొందించే లక్ష్యంతో పాకిస్తాన్ జాతీయు డు ఆసిఫ్ మర్చంట్ ఈ చర్యకు పాల్పడ్డారని అమెరికా అటార్నీ జనరల్ మెరిక్ గార్లాండ్ ఆరోపించారు. ఈ నిందితుడు ఇరాన్ లో కొంతాకాలం గడిపిన తర్వాత కొందరిని హత్య చేయించేందుకు పాకిస్తాన్ నుంచి అమెరికాకు వెళ్లాడని నిన్న బ్రూక్లిన్ ఫెడరల్ కోర్టులో సీల్ చేయని క్రిమినల్ ఫిర్యాదు లో పేర్కొన్నారు. కాగా, జులై 12వ తేదీన దేశం విడిచి వెళ్లేందుకు సిద్ధమవుతున్న పాకిస్థాన్

జాతీయుడిని అరెస్టు చేసినట్లు పత్రికలు తెలిపాయి. గత నెలలో పెన్సిల్వేనియాలో డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం విఫలమైన నెలలోపే ఈ కుట్ర బట్టబయలైంది.

**NSD**
**IMD-WEATHER**

రాబోయే 4 రోజుల్లో హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్‌లలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం ( IMD) అంచనా వేసింది. హిమాచల్ ప్రదేశ్ , పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్ , ఉత్తరాఖండ్‌లలో ఈరోజు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా , జమ్మూ-కశ్మీర్, తూర్పు ఉత్తరప్రదేశ్, తూర్పు రాజస్థాన్, పంజాబ్, హర్యానా, చండీగఢ్‌లలో రాబోయే 2 నుండి 3 రోజులలో భారీ వర్షాలు కురుస్తాయి. ఈ పరిస్థితులు ఈరోజు తమిళనాడు , కోస్తాంధ్ర, తెలంగాణ, గోవాలలో కూడా ఉండనున్నాయి. తూర్పు, ఈశాన్య భారతదేశంలో, రాబోయే 4 రోజుల్లో అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ వారంలో ఢిల్లీలో ఉరుములు , మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

**MANU BHAKER- WELCOME**

పారిస్ ఒలంపిక్స్ 2024 లో రెండు పతకాలు సాధించిన స్టార్ ఇండియన్ షూటర్ మను భాకర్ ఈరోజు భారతదేశానికి తిరిగి వచ్చారు. ఈ ఉదయం దేశ రాజధానిలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆమెకు అభిమానులు , యువజన వ్యవహారాలు , క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు.

**NSD**
**AP-DIGITAL TRANSFORMATION**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, గూగుల్, యూట్యూబ్ ఉన్నత స్థాయి అధికారుల కు మధ్య నిన్న సమావేశం జరిగింది. ఈ కీలకమైన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర డిజిటల్ ప్రయాణంలో గణనీయమైన పురోగతి కనిపించింది . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర సాంకేతిక పురోగతిని వేగవంతం చేసేందుకు అవసరమైన వ్యూహాత్మక సహకారాన్ని పరిశీలించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు, యూట్యూబ్ గ్లోబల్ CEO నీల్ మోహన్‌తో సహా Google నుండి ముఖ్య ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**NSD**

**AMRIT UDYAN**

రాష్ట్రపతి భవన్‌లోని అమృత్ ఉద్యాన్ ఈనెల 16 నుంచి ప్రారంభమై వచ్చే నెల 15 వరకు ప్రజలకు అందుబాటులో వుంటుందని రాష్ట్రపతి భవన్ వర్గాలు తెలిపాయి . మొదటిసారిగా, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 29వ తేదీని క్రీడాకారులకు , ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకుని సెప్టెంబర్ 5వ తేదీని ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా కేటాయించారు. రాష్ట్రపతి భవన్‌లోని 35 వ గేట్ నంబర్ ద్వారా ప్రజలకు ప్రవేశం ఉంటుంది.

NSD

**ANKIT:AASHISH DP-II 07.08.2024**
**PREZ VISIT (V/C- FOR 2 PM)**

President Droupadi Murmu has arrived in Auckland, New Zealand this afternoon on a two-day state, at the invitation of the Governor-General, Dame Cindy Kiro. This will be a Presidential visit to New Zealand after eight years. Our correspondent covering the event has filed this report.

**[V/C-SRI SAI]**

***President Droupadi Mumru's state visit to New Zealand will cover wide ranging issues over the next two days. She will hold bilateral meetings with the Governor-General, Dame Cindy Kiro,***

***and Prime Minister, Christopher Luxon. The President is scheduled to address an International Education Conference in Wellington, where India is the Guest of Honor. She will also interact with the Indian diaspora and Friends of India at a community reception in Auckland. This state visit is expected to give further impetus to the growing relations in a large number of areas. SRI SAI FOR AKASHVANI NEWS FROM NEW ZEALAND."***

**SRI SAI/NEW ZEALAND/MAIL/1246 HRS**

**ANKIT::RZ DPP 07.08.2024**

**LS - IT**

Government is planning to take the IT industry to tier-2 and tier-3 cities of the country to ensure that every citizen gets the benefit of the IT revolution. Replying to a supplementaries during question hour in Lok Sabha, Minister of state of Electronic and IT Jitin Prasada said, the government has established 65 Software Technology Parks of India (STPI) centres and out of which 57 are in tier-2 and tier-3 cities. He said, government will take more initiative to increase connectivity in rural India and setting up IT hubs. Mr Prasada said, 54 lakh employment have been generated in the IT sector and out of which 37 per cent are women employees.

<><><>**PARLIAMENT TEAM/ 1138**

**ANKIT DP-I 07.08.2024**

**VP- PM- HANDLOOM DAY**

The 10th National Handloom Day is being observed across the country today. To mark the day, Vice-President Jagdeep Dhankhar with his wife Sunita Dhankhar is attending an event being organised at Vigyan Bhawan in New Delhi. Prime Minister Narendra Modi has extended his greetings to the nation on the day. In a social media post, Prime Minister Modi said that he takes immense pride in the rich heritage and vibrant tradition of handlooms across the country. He added, the nation also cherishes the efforts of the country's artisans and reiterates its commitment to be 'Vocal for Local.'

**<><>RAHISUDDIEN/1019**

**SHUKLA::AASHISH MP-I 07.08.2024**

**AP-DIGITAL TRANSFORMATION**

A pivotal video conference convened yesterday between the Andhra Pradesh government and high-level executives from Google and YouTube,

marked a significant stride in the state's digital journey. Led by Chief Minister N. Chandrababu Naidu, the meeting explored strategic collaborations to accelerate the state's technological advancement. Joining the discourse were Union Civil Aviation Minister Ram Mohan Naidu and key representatives from Google, including Neal Mohan, Global CEO of YouTube; Sanjay Gupta, President, Asia Pacific Region at Google; Leslie Miller, Global VP YouTube; and Sreenivasa Reddy, Managing Director, Government Affairs, India.

**ALLU MURALI/ANDHRA PRADESH/MAIL/0703**

**SHUKLA MP-I 07.08.2024**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast widespread rainfall over Himachal Pradesh and Uttarakhand during the next 4 days. The IMD said that very heavy rainfall will be likely over Himachal Pradesh, West Uttar Pradesh, East Madhya Pradesh and Uttarakhand today. Meanwhile, heavy rainfall conditions will prevail over Jammu-Kashmir, East Uttar Pradesh, East Rajasthan, Punjab, Haryana and Chandigarh during the next 2 to 3 days. These conditions will also be present over Tamil Nadu, Coastal Andhra Pradesh, Telangana and Goa today. In East and North North-East India, the IMD has predicted heavy to very heavy rainfall over Assam, Meghalaya, Arunachal Pradesh, Nagaland, Manipur, Mizoram and Tripura during the next 4 days. The weather agency has forecast light to moderate rainfall with thunderstorm and lightning over Delhi during the week.

**<><>ADARSH/0756**

**ANKIT DP-I 07.08.2024**

**MANU BHAKER- WELCOME**

Double Olympic Medalist and Star Indian shooter Manu Bhaker returned to India today. She received an overwhelming welcome by her fans and officials of the Ministry of Youth Affairs and Sports at Indira Gandhi International Airport in the National Capital this morning.

**<><>RAHISUDDIEN/1051**

**ANKIT DP-II 07.08.2024**

**PAK NATIONAL-TRUMP**

A Pakistani national with purported ties to Iran has been charged for plotting to assassinate former President and Republican presidential

candidate Donald Trump and multiple other public officials. US Attorney General Merrick Garland, who announced the charges against Pakistani National Asif Merchant yesterday, indicated that the target was former President Trump without naming him. According to a criminal complaint unsealed in Brooklyn federal court yesterday, after spending time in Iran, Asif Merchant flew from Pakistan to the US in April to recruit hitmen to carry out the alleged plot. The complaint said, the plot failed as the person Merchant contacted was a confidential informant working with the FBI. The court papers said the plot involved multiple elements including stealing documents from a target's home, planning protests, and killing a politician or government official. The papers said, the Pakistani national was arrested on 12th of July as he was getting ready to catch a flight out of the country. The revelation about this plot comes less than a month after failed assassination attempt on Donald Trump in Pennsylvania last month.

**SWATI/PRIYA/IANS/NET/1104**

**ANKIT DP-I 07.08.2024**

**TAGORE- DEATH ANNIVERSARY**

The Nation is paying tribute to distinguished poet, writer of repute, great philosopher, social reformer and educationist Gurudev Rabindranath Tagore on his death anniversary today. Remembering the Nobel laureate and composer of India’s National Anthem, Home Minister Amit Shah in a social media post, said, Gurudev not only inspired the society towards self-culture, tradition and awareness of India through his creations, but also provided a new energy to the freedom movement by instilling a sense of self-respect among the countrymen. Mr. Shah said, Tagore introduced Indian philosophy to the entire world by establishing Visva Bharati University. The Minister said, Gurudev's thoughts will continue to illuminate the world for eternity. Union Minister for Coal and Mines G. Kishan Reddy and Minister of Consumer Affairs, Food and Public Distribution Pralhad Joshi also paid glowing tribute to the distinguished poet. Tagore is renowned for his immense contribution in the field of literature, music and art. The National Anthem of India is composed by Rabindranath Tagore. Gurudev Tagore made a significant contribution towards India’s freedom movement.

**<><>RAHISUDDIEN/1155**

**SANJIO EP-II 06.08.2024**
**US KAMALA HARRIS**

The United States Vice-President Kamala Harris has formally secured the Democratic presidential nomination. Harris who became the first Indian-American to win the nomination from a major political party, elected Minnesota Governor Tim Walz as her vice-presidential candidate today. Harris' nomination became official after a five-day round of online balloting by Democratic National Convention delegates ended yesterday night. The party, in a statement revealed that 99 percent of delegates had cast their ballots for Harris. She is expected to ceremoniously accept the nomination at the Democratic National Convention in Chicago later this month, after which she can be certified on state ballots. Democratic Vice-presidential candidate Mr. Walz, who is Midwestern Governor and military veteran helped enact an ambitious Democratic agenda for his state, including sweeping protections for abortion rights and generous aid to families.

**NET/PKM/BHANU/2049 HRS**